రిపోర్టు ఇచ్చాక ఈ విషయాలు తెలిసాయి. కుంటి దాన్ని నాకేమని ఇన్నాళ్ళు భయం లేకుండా తిరిగింది. కాని ఆ కామాంధులు దాన్ని బలితీసుకున్నారు. కామానికి కళ్ళు లేవని నిరూపించారు.

♦ ♦ ♦

దాదా సాహెబ్ చెప్పింది విని ఆశ్చర్యపోయాడు శ్రీనాథు. గ్లిసరిన్ లేకుండానే అతని కళ్ళు చెమ్మగిల్లాయి.

'బాబూ! మాలతి మీకేమౌతుంది' అడిగాడు దాదా.

'ఆమె అభిమానించే నటుణ్ణి నేనే. ఆమెని చూడాలని, ఆమె ఋణం తీర్చుకోవాలని వచ్చాను. కాని ఋణపడి వెళ్ళిపోతున్నాను'.

'మీరు మాలతికి ఋణపడ్డారా?'

'ఔను! ఆపదలో నాకు యేబై ఇచ్చింది. నేను ఈనాడు నటుడుగా రాణించడానికి ఆమే కారణం. ఆమెకి ఐదువేలు ఇద్దామని తీసుకొచ్చాను'

'బాబూ! మీరు మంచి వారిలా వున్నారు. మీరిచ్చే ఆడబ్బు ఏదైనా స్త్రీల సంక్షేమ శరణాలయానికి మాలతి పేరున ఇవ్వకూడదూ!'

'ఇవ్వను నేనే ఆ త్యాగమూర్తి పేరున ఒక స్త్రీ సంక్షేమ శరణాలయం కట్టిస్తాను, వస్తాను' బరువుగా కదిలాడు శ్రీనాథు.

(సంపూర్ణం)



# ఆడపిల్లల తండ్రి

♦ రచన : శ్రీ బి. వి. పట్నాయక్ ♦

'టుక్ టక్' అని శబ్దంతో వచ్చి తలుపుతీసింది

లక్ష్మి తలుపు తీసేసరికి ఎదురుగావున్న వ్యక్తిని చూసింది. ఆరు అడుగుల పొడవు కొద్దిపాటి తెలుపు, పూర్వం మునిషిలా పంచా కమీజు, ఒక చేతిలో గొడుగు ఒక చేతిలో సంచి భుజం మీద తువ్వాలు. ఈ లక్షణాలున్న వ్యక్తిని చూసి పెళ్ళిళ్ళ పేరయ్యా అని ఊహించింది.

'ఎవరండి మీరు? ఎవరు కావాలిమీకు?', అని ప్రశ్నించింది లక్ష్మి.

'చూస్తుంటే తెలీ లేదమ్మా! నేను ఎవర్నో. వూరంతా అనుకుంటారు పెళ్ళిళ్ళపేరయ్యా అని. అదిసరేకాని మీ ఆయనగారు ఇంట్లో లేరా?' అని ప్రశ్నించాడు పెళ్ళిళ్ళ పేరయ్య.

'పైన అలా నిల్చుండి పోయారు రండి ఇంటిలోనికి' అంటూ ఇంటిలో సోఫా చూపించింది లక్ష్మి.

'మా శ్రీవారు చిన్న పనిమీద పార్వతీపురం వెళ్ళారు ఈరోజు పదకొండు గంటలకు వచ్చేస్తాను అన్నారు. ఇప్పుడు టైమ్కూడ పదకొండు అయ్యింది. చినమేరంగి-పార్వతీపురం బస్సులో రావచ్చు' అని సమాధానమిచ్చింది లక్ష్మి.

'అమ్మాయి! నీ పేరేమమ్మా?' అని ప్రశ్నించాడు పెళ్ళిళ్ళ పేరయ్య.

'నా పేరండి లక్ష్మి' అని సమాధానమిచ్చింది లక్ష్మి.

'అమ్మాయి లక్ష్మి, నీకు ఎంతమంది అమ్మాయిలు' అని మరలా ప్రశ్నించాడు పెళ్ళిళ్ళ పేరయ్య.

'ముచ్చటగా ముగ్గురు అమ్మాయిలు మొదటి అమ్మాయి పేరు మాలతి. ఇప్పుడు ఇంటర్ చదువుతుంది. రెండో అమ్మాయిపేరు మనోహరి, మొన్ననే తొమ్మిది పాసయ్యి పదికి వచ్చింది. మూడో అమ్మాయి పేరు రోహిణి, ఆరు పాసయ్యి ఏడుకు వచ్చింది' అన్నది లక్ష్మి.

'మూడో అమ్మాయిపేరు ముద్దుగా వుంది' అన్నాడు పెళ్ళిళ్ళ పేరయ్య.

'పెద్దకన్న అమ్మాయి చాల జావుటుంది, దానికే మా తమ్ముడు వేంకటేశ్వరరావుకి ఇవ్వాలనుకుంటున్నాం, ఇప్పుడు డిగ్రీ చదువుతున్నాడు. వాళ్ళ ఋణానుబంధం ఎలా వుంటుందో ఏమిటో కాని ముందు పెద్ద అమ్మాయిని పెళ్ళిచెయ్యాలని అనుకుంటున్నాం, సంబంధాలు గురించి మేము తిరగక, రాక అలా వుండిపోయాం. ఇప్పుడు మీరు మాకు తోడయ్యారు. మీరు ఓ మంచి సంబంధం చూసి పిల్లకు పెళ్ళి చెయ్యాలి' అంటూ ఇంట్లో వున్న ప్లాస్కులో టీ తీసి పెళ్ళిళ్ళ పేరయ్యకిచ్చింది లక్ష్మి.

'అయితే మీకు సరిపోయే సంబదం ఒక్కటి వుంది. పాలూరు డిగ్రీ కాలేజిలో కామర్సు లెక్చరర్ గా పనిచేస్తున్నాడు అబ్బాయి. వాళ్ళది చాల మంచి కుటుంబమే ముందువాళ్ళు ఇక్కడ గుమ్మలక్ష్మీపురంలోనే వుండేవారు వుద్యోగరీత్య పాలూరు వెళ్ళిపోయారు. అబ్బాయి తండ్రి రిటైరై పోయారు. ఇప్పుడు అబ్బాయితోనే వుంటున్నారు. మీరు ఊ అంటే చాలు అబ్బాయిని నేనే దగ్గరుండి తీసుకువస్తాను మీ అమ్మాయిని చూపడానికి' అన్నాడు పెళ్ళిళ్ళ పేరయ్య.

'మన మాటల్లోనే వచ్చేశారు మా శ్రీవారు' అంటూ ఏమండి వచ్చేశారా? పార్వతీపురంలో అందరూ క్షేమమే కదా!' అని భర్తను పలకరించింది లక్ష్మి.

'క్షేమమే ఇతనెవరు? అని ప్రశ్నించారు లక్ష్మి శ్రీవారు. ఇతనండి పెళ్ళిళ్ళపేరయ్య. మన పెద్ద అమ్మాయికి ఏదో సంబందం వుంటే తెచ్చారు. అబ్బాయి పాలూరు డిగ్రీ కాలేజిలో కామర్సు లెక్చరర్ గా పనిచేస్తున్నాడట' అన్నది లక్ష్మి.

పెళ్ళి సంబంధం అనేసరికి లక్ష్మి శ్రీవారి మనసు ఆనందంతో నిండిపోయింది. ఒక అమ్మాయిని పెళ్ళిచేస్తే గుండె మీద వుండే కొంత బరువైనా తీరుతుందని. 'అబ్బాయి మంచివాడేనండి' అంటూ పెళ్ళిళ్ళ పేరయ్యను సమీపించారు లక్ష్మి శ్రీవారు.

విషయాలన్నింటిని పూసగుచ్చేటట్టు చెప్పాడు పెళ్ళిళ్ళపేరయ్య.

'మాకు కట్నంకి లోపం లేదండి అబ్బాయికి పాతిక వేలుదాక ఇచ్చుకోగలం, మా అమ్మాయికి సారిచీర ఇచ్చుకోగలం కూడ 'నవ్వుతూ అన్నారు లక్ష్మి శ్రీవారు.

'లక్ష్మి ఈయనకి నాకు భోజనం రడీ చెయ్యి' అని ఆజ్ఞాపించారు లక్ష్మిశ్రీవారు.

'ఆఁ...అలాగేనండి టేబుల్ మీద భోజనం ఏరేంజ్ చేస్తున్నా అందాక మీట్లాడుతూ వుండండి' అంటూ టేబుల్ క్లీన్ చేసింది లక్ష్మి.

సీరియల్ కథ

# సీతాపతి కథ

రచన :
శ్రీ రేగులపాటి కిషన్ రావు

( గత సంచిక తరువాయి )

సీతాపతి డ్రెస్సు మార్చుకొని భోజనం చేయకుండానే బడికి వచ్చేశాడు. కాలింగ్ బెల్ మోగగానే గబ గబా హెడ్‌మాస్టర్ ముందుకు వచ్చేశాడు

అతన్ని చూడగానే అడిగాడు హెడ్‌మాస్టర్ 'ఆకు పచ్చ పేపర్ వెయిట్ కనిపించడం లేదేం' మరోక సారి అడిగారు.

'... ... ...'

ర ర

'మామయ్యా!' పిలుపు వినిపించింది

పడక గదిలో భార్య కౌగిలిలో వున్న సీతాపతి ఆ పిలుపును పట్టించుకోలేదు.

పాఠశాల పిల్లవాడెవరో ద్వారం ముందు నిలబడి రెండు మూడుసార్లు పిల్చాక వరండాలో చదువుకుంటున్న రంగనాథం వెళ్ళి తలుపుతీశాడు.

'జిల్లా పరిషత్ సెక్రటరీ వచ్చారు. మామయ్యను రమ్మంటున్నారు' చెప్పాడతడు.

రంగనాథం గిరుక్కున వెనక్కు తిరిగి 'అన్నయ్యా!' అంటూ పిల్వబోయాడు.

అప్పటికే గది తలుపులు తీసుకొని కంగారుపడుతూ బయటకు వచ్చాడు అక్కడ నిలబడివున్న విద్యార్థిని చూసి అడిగాడు 'సెక్రటరీగారు వచ్చి ఎంత సేపయింది బాబూ!'

ఆ విద్యార్థి ఇల్లు బడిముందే వుంది. అతడన్నాడు 'ఇంతకు ముందే వచ్చారు. నేను మా ఇంటి ముందున్న గద్దెమీద కూర్చుండి చదువుకుంటున్నాను. ఆయన నావైపు చూసి బాబూ ఒకసారి ఇలా వస్తావా' అన్నారు. నేను అతని దగ్గరకు వెళ్ళగానే 'స్కూల్ నైట్ వాచ్‌మెన్ ఇల్లు ఎక్కడ వుందో తెలుసా బాబూ' అన్నారు. నేను తెలుసు నన్నట్టు తలవూపాను 'జిల్లా పరిషద్ సెక్రటరీ వచ్చారని వాచ్‌మెన్‌కు చెప్పివస్తావా?' అన్నారు. నేను సరేనని చెప్పి నీదగ్గరకు పరుగెత్తి వచ్చాను'

'నేనిప్పుడే వస్తానుండు' అని చెప్పి ఇంట్లోకివెళ్ళి పైంటు, షర్టు వేసుకొని పాఠశాల ముందుకు వచ్చాడు. భయంభయంగా అడుగులు వేస్తూ సెక్రటరీ దగ్గరకు వచ్చి వినయంగా రెండుచేతులు జోడించి నమస్కరించాడు.

సెక్రటరీ తిరిగి నమస్కరించలేదు. అతడు కళ్ళ జోడుతీసి ఎడమచేత పట్టుకొని కుడిచేత దస్తీతో ముఖం తుడుచుకుంటూ గంభీరమైన కంఠస్వరంతో అన్నాడు. ప్రతిరోజు రాత్రి ఇంట్లోనే పడుకుంటావా?'

'లే... లేదండి ఈరోజు కాస్త...'

'నువ్వేమీ చెప్పనక్కరలేదు, నైట్ వాచ్‌మెన్ ఉద్యోగంలో వున్న నువ్వు రాత్రివేళ పాఠశాలలో

---

'ఇక వచ్చేయండి' అంది ఇద్దరూ వచ్చి టేబుల్ మీల్స్ చేసారు. కిళ్ళీనమిలిన పెళ్ళిళ్ళ పేరయ్య చూడండి 'ఈ బుధవారం చాల మంచి రోజు నేను ఆ కుర్రవాడు అమ్మాయిని చూడడానికి వస్తాం' అని చెప్పి వీధిలోనికి దారి తీశాడు.

రోజులు గడిచాయి బుధవారం వచ్చింది. వస్తామనేవారు రాలేదు అలాంటి బుధవారాలు ఐదుగడిచాయి. అర్ధంగారి లక్ష్మి శ్రీవారు సాలూరు డిగ్రీ కాలేజికి వెళ్ళారు. అక్కడ వుండే కామర్స్ లెక్చరర్‌ని చూశారు. వయసు సుమారు ఏభై వుంటుంది ఆ రోజు పెళ్ళిళ్ళ పేరయ్య తిండికోసమని ఈ మోసం చేశాడని, హోటల్లో తింటే ఏ ఐదురూపాయలో అవుతుంది పెళ్ళిసంబంధాల నిమిత్తం వచ్చినట్లు వచ్చి భోంచేసాడు అని మనసులో అనుకొని ఇంటివైపు దారితీశారు లక్ష్మి శ్రీవారు.